క్లుప్తంగా

టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు



బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ మండల పరిధిలో బుధవారం టీఎన్జీవోస్ ఎస్సారెస్పీ యూనిట్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాలను గురించి వివరించారు. మండల పరిషత్ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు.

బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్: మహిళ రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం ఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలో బుధవారం వారు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. దేవారం మాట్లాడుతూ.. ఢిల్లీలో మహిళా రెజ్లర్లపై కేంద్ర పోలీసు బలగాల ధమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే బాధ్యతల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, నాయకులు శేఖర్, ఏపీ గంగన్న, రాజన్న, రమేష్, ఎం నరేందర్, సునీత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి దీక్షా దివస్



బోధన్: మండలకేంద్రాల్లో రేపటి నుంచి సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ పేర్కొన్నారు. పట్టణలోని గ్రామ చావిడి వద్ద బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుంచి 22 వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఎవరి కోసమని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, సొంత స్థలాలున్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, పంట రుణమాఫీ తదితర డిమాండ్లతో ఈ నెల 2నుంచి 12వరకు మండల కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని తలపెట్టామని వెల్లడించారు. నాయకులు శంకర్, సాయిలు, నాగమణి, ప్రవీణ్, ఎల్లన్న, గోపి పాల్గొన్నారు.

బోధన్ బల్దియా సమావేశం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి అధ్యక్షతన బోధన్ బల్దియా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 34 ఎజెండా అంశాలుగా అదనంగా 16 ఎజెండా అంశాలు మొత్తం 50 ఎజెండా అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 33.50లక్షలు బల్దియా అభివృద్ధి పనుల కోసం సభ్యులు ఆమోదం తెలిపినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

రైతు దినోత్సవ వేడుకల నిర్వహణపై సమావేశం



బాల్కొండ: బాల్కొండ, మెండోరా మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం ఏర్పాట్లపై బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీవో సింహచలం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భాగంగా రైతు వేదిక వద్ద రైతులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులను అధిక సంఖ్యలో పాల్గొనేల చర్యలు తీసుకోవాలన్నారు. ఓఎస్డీ విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్లు వినోద్, సతీష్‌రెడ్డి, ఎంపీడీవోలు సంతోష్‌కుమార్, శ్రీనివాస్, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- పలు మండలాల్లో తెలంగాణ అవతరణ వేడుకలపై సమావేశాలు



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులు, ప్రజా ప్రతినిదులతో బుధవారం ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూన్ 2నుంచి 22వరకు నిర్వహించే ఉత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉత్సవాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం భాగస్వాములను చేయాలన్నారు. జెడ్పీ సీఈవో గోవింద్‌నాయక్, ఎంపీపీ నర్సయ్య, జెడ్పీటీసీ సంతోష్ ఉన్నారు.

రుద్రూర్ మండలంలో...

రుద్రూర్: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో బుధవారం మండల పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ నరోజి గంగారాం, ఎంపీపీ అక్కపల్లి సుజాతనాగేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో బాల గంగాధర్, రైతుబంధు మండల అధ్యక్షుడు తోట సంగయ్య, ఎంపీవో సాయిలు, ఎంఈవో శాంతకుమారి, ఏఎస్సై రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వర్ని మండలంలో...

వర్ని: మండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో బషీరుద్దీన్, తహసీల్దార్ విటల్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ మండలంలో...

బాల్కొండ: ముప్కాల్ మండలకేంద్రంలో ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. జెడ్పీటీసీ బద్దం నవ్య, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కోఆప్షన్ సభ్యుడు మునీరొద్దీన్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలో...

వేల్పూర్: మండలకేంద్రంలో మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఐకేపీ ఏపీఎం మదుసుధన్ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో మహిళా సంఘాల సభ్యులంతా పాల్గొనాలన్నారు. రుణాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని చెప్పారు. సమాఖ్య అధ్యక్షురాలు ఒసిమా, సీసీలు ప్రవీన్, వరలక్ష్మీ, ప్రకాశం, రవి, మురళి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రుద్రూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గంగారాం



వర్నిలో మాట్లాడుతున్న ఎంపీపీ మేక శ్రీలక్ష్మి



ముప్కాల్ మండల కేంద్రంలో..

ఇళ్ల పట్టాల పంపిణీకి కసరత్తు

- సిర్పూర్, జీజీ నడ్కుడ గ్రామాల్లో స్థలాలు గుర్తించిన అధికారులు
- నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



సిర్పూర్‌లో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నారు. ఇందుకు సిర్పూర్, జీజీ నడ్కుడ గ్రామాల్లో అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. ఇందుకు గురువారం నుంచి మూడురోజుల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే అర్హులను గుర్తించి ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున స్థలాలకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 112 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు కసరత్తు చేపట్టారు. అయితే, ఈ నెల 3వరకు సంబంధిత సిర్పూర్, జీజీ నడ్కుడ పంచాయతీల్లో గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తు చేసుకునే ప్రజలు కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్‌తో పాటు ఇంటి పెద్ద పాస్‌పోస్ట్ సైజు ఫోటో ఇవ్వాలని తహసీల్దార్ ఒక ప్రకటనలో సూచించారు.

లింగాయత్‌ల ర్యాలీకి తరలిరండి

బోధన్: హైదరాబాద్‌లో ఈనెల 4న వీరశైవ లింగాయత్, లింగబలిజ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లింగాయత్‌ల మహార్యాలీకి సంఘ సభ్యులు తరలిరావాలని సమాజ్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్‌శివప్ప తెలిపారు. ఈమేరకు పట్టణంలో బుధవారం సమాజ్ రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల ప్రతినిధులతో కలిసి ఆయన మహార్యాలీ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, మాట్లాడారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సామాజిక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం, చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించడం, ఓబీసీ జాబితాలో చేర్చడం ప్రధాన డిమాండ్ల సాధన కోసం ర్యాలీ తలపెట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లింగాయత్‌ల జనాభా 40 నియోజక వర్గాల పరిధిలో 40 లక్షల మంది ఉంటారని, రాబోయే ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీ లు 10చొప్పున ఎమ్మెల్యే, కనీసం మూడు చొప్పున ఎంపీ సీట్లు లింగాయత్‌లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజ్ రాష్ట్ర ప్రతినిధి న్యాయవాది దినేష్ పాటిల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కన్వీనర్లు బస్వరాజ్‌పటేల్,గంగాధర్‌రావు దేశాయ్, పట్టణ ప్రతినిధులు లక్ష్మణ్‌పటేల్, కర్నె హన్మంత్‌రావు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి

మాక్లూర్: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు వేగవంతం చేసి, వెంటనే రైసు మిల్లులకు తరలించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మాదాపూర్, ఒడ్డెట్‌పల్లి, మదన్‌పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. వర్షాకాలం ముంచుకొస్తున్నా కొన్ని గ్రామాల్లో 50 శాతం కూడ కొనుగోళ్లు జరుగకపోవటం విచారకరం అన్నారు. ఇలా అయితే రైతు పండించిన ధాన్యం కొనేది ఎప్పుడు, రైతుకు డబ్బులు వచ్చేది ఎప్పుడు అంటూ ప్రభుత్వంపై ఆసహనం వ్యక్తం చేశారు. కొనుగోళ్లు వేగవంతం చేయకుంటే రైతులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాయకులు సంతోష్, వినోద్, ముప్ప గంగారెడ్డి, జిట్టా గంగాధర్, రాజు, సురేష్, లింగన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



కమ్మర్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు బుధవారం బీఆర్ఎస్ చేరారు. హైదరాబాద్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీజేపీ నేతలు గంగారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, ముత్యంరెడ్డి, కాంగ్రెస్, ఇంతర పార్టీల నుంచి రాజేందర్, మహిపాల్, రోహిత్‌రెడ్డి, జలపతిరెడ్డి, రాజేందర్, బాల్‌రెడ్డి, బాలకృష్ణ, శివారెడ్డి తదితరులు పార్టీలో చేరగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు రేగుంట దేవేందర్, బద్దం చిన్నారెడ్డి, అహ్మద్, బద్రి, సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

రుద్రూర్: రైతులపై ప్రత్యేక దృష్టిపెట్టి, వారి సమస్యలను పరిష్కరించాలని కోటగిరి ఎంపీటీసీ మనోహర్ డిమాండ్ చేశారు. కోటగిరిలో బుధవారం ఎంపీపీ సునీత శ్రీనివాస్‌రావ్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మనోహర్ మాట్లాడుతూ.. రైతులకు ఏక కాలంలో రైతు రుణమాఫీ చేయాలని, తరుగు తీయకుండా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఇరిగేషన్ కాలువను బాగు చేయాలని, డ్వాక్రా మహిళలకు పావల వడ్డీ వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల సభలో పలు సమస్యల గూర్చి మనోహర్ ఒక్కరే ప్రశ్నించడం విశేషం. వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ అజీమ్, పోతంగల్ తహసీల్దార్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.



అధికారిని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ మనోహర్

జీపీ స్థలాల రక్షణకు హద్దుల ఏర్పాటు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో రోడ్డు పక్కనున్న గ్రామ పంచాయతీ స్థలాల రక్షణకు అధికారులు నడుం బిగించారు. భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని ఇటీవల గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. దీంతో డీపీవో జయసుధ ఆదేశాల మేరకు ఎంపీవో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఆధ్వర్యంలో జీపీ స్థలాల చుట్టూ జేసీబీలతో గుంతలను తవ్వించారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు, చుట్టు పక్కల గ్రామాల నుంచి సెక్రెటరీలను రప్పించారు. భూముల రక్షణకు హరితహారంలో మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు ప్రణాళిక రూపొదించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలి

బోధన్: నియోజకవర్గం పరిధిలోని మంజీర, గోదావరి నదులు, వాగుల నుంచి యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలని వైఎస్ఆర్‌టీపీ బోధన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నింబూరి సత్యవతి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను వాహనాల్లో తరలించి అమ్ముకుంటున్నారని, భారీ సంఖ్యలో ఇసుక వాహనాల రవాణా వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు, వీఆర్ఏలను ఇసుకాసురులు బెదిరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే షకీల్ అనుచరులు ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలకు ఉపక్రమించాలని కోరారు.

నూతన నియామకాలు..

ఎడపల్లి మండల పార్టీ రైతు విభాగం అధ్యక్షుడిగా పోచయ్య, యువజన విభాగం అధ్యక్షుడిగా గట్టు అశోక్, క్రిస్టియన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా స్వప్న, మున్సిపల్ 27వ వార్డు పార్టీ అధ్యక్షురాలిగా షాహీన్ ఫిరదోష్‌లను నియమించినట్లు సత్యవతి వెల్లడించారు. వీరికి నియామక పత్రాలను అందించారు.



బోధన్‌లో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌టీపీ నేతలు

అధికారులు స్పందించాలి..

బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని మంజీర తీర గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణ యథేచ్ఛగా కొనసాగుతుందని అధికారులు వెంటనే స్పందించి అడ్డుకోవాలని ఖండ్‌గావ్ గ్రామ యువకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాగేష్, అశోక్, నరసింహ, దిక్మాంత్, పీరాజి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకుకు దూరంగా ఉండాలి

ఆర్మూర్‌టౌన్: పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోగల పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతిరోజు లక్షల మంది మరణిస్తున్నారన్నారు. ప్రజలు పొగాకు అలవాటును పూర్తిగా మానుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ ఆయేషా, అండ్రూస్, సాయి, చంద్రశేఖర్, ఆనంద్, చరణ్, అనురాధ, సౌందర్య పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

5న పీవైఎల్ రాష్ట్ర మహాసభలు

బోధన్: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 5, 6 తేదీల్లో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రెండో మహాసభలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రావణ్ కుమార్, కిషన్ తెలిపారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని పీఆర్టీయూ భవన్ ఆవరణలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట వరదయ్య అధ్యక్షతన జరిగే మహాసభలకు సినీ దర్శక నిర్మాత, నటుడు ఆర్ నారాయణ మూర్తి, పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్, సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ కేంద్ర నాయకుడు సాధినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. సభల్లో గత ఉద్యమాలను సమీక్షించుకుని భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. నాయకులు వినోద్, జగదీష్, నవీన్, రాజశేఖర్, సంతోష్, కృష్ణంరాజులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బండి సంజయ్‌కు ఘన స్వాగతం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు బుధవారం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య నూతన గృహప్రవేశానికి బండి సంజయ్ వెళ్తుండగా, పెర్కిట్ వద్ద నాయకులు స్వాగతం పలికి, సన్మానించారు. అనంతరం బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు వినయ్‌రెడ్డి నివాసంలో బండి సంజయ్ ఆతిథ్యం స్వీకరించారు. పెద్దోళ్ల గంగారెడ్డి, జెస్సు అనిల్, నాయకులు పాల్గొన్నారు.



జీలుగ విత్తనాల పంపిణీ



బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో బుధవారం సొసైటీ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన జీలుగ విత్తనాలను బుధవారం జెడ్పీటీసీ తలారి గంగాధర్, చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి పంపిణీ చేశారు. రైతుబంధు మండల కోఆర్డినేటర్ సాయిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా మహలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠాపన



రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మహలక్ష్మీదేవి ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. లింగేశ్వరగుట్ట బాలయోగి కృష్ణమహరాజ్ స్వామి మహోత్సవానికి హాజరై భక్తులకు ప్రవచనం చేశారు. సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఎంపీపీ లావణ్యారాంరెడ్డి, వైస్ ఎంపీపీ దశాగౌడ్, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 –	ఫాస్ట్ ఎక్స్ (తెలుగు) 10.30, 4.10, 7.10 గ్రే: ది స్పై హూ లవ్డ్ మీ (తెలుగు) 1.30 2018 (తెలుగు) – 10.10 (రాత్రి)
స్క్రీన్-2 –	బిచ్చగాడు2 – 12.15, 3.30, 6.45, 10.00
స్క్రీన్-3 –	మేమ్ ఫేమస్ – 10.30, 4.30, 10.30 మళ్లీ పెళ్లి – 1.40, 7.40
స్క్రీన్-4 –	మెన్‌టూ (తెలుగు) – 12.20, 9.15 2018 (తెలుగు) – 3.05 ది కేరళ స్టోరీ (తెలుగు) – 6.15

సంక్షిప్తం

తోపుడు బండ్ల వితరణ



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో బుధవారం రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు. రోటరి మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, పెర్కిట్ మాజీ సర్పంచ్ ఎన్వీ హన్మంత్‌రెడ్డి తండ్రి ఎన్వీ వెంకట్‌రెడ్డి స్మారకార్థం పది మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను వితరణ చేశారు. రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు బండారి ప్రసాద్, ప్రాజెక్టు చైర్మన్‌లు కాంతి గంగారెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలి పదవీ విరమణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికురాలు సుంకరి గంగుబాయి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం గంగుబాయిని మెమోంటో, శాలువతో సత్కరించారు. కమిషనర్ ప్రసాద్‌చౌహన్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని ఊట్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త వీరేశం, గ్రామ ప్రజాప్రతినిధి పద్మారావ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాలను బుధవారం బీజేపీ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్‌రెడ్డిలు పరామర్శించారు. సుధాకర్‌చారి, విఠల్‌గౌడ్ ఉన్నారు.

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పాలమూరి జ్యోతిరాజు తల్లి ఇటీవల మృతిచెందింది. దీంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత బుధవారం పరామర్శించారు. జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు, వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్, తదితరులున్నారు.

నేటినుంచి అందుబాటులో ఉండనున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్: ఎమ్మెల్యే షకీల్ గురువారం నుంచి ఈ నెల 22వరకు పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే పీఏ అఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు.

ముప్కాల్ ఏఎస్సైకి విశిష్ట సాహిత్య పురస్కారం

బాల్కొండ: ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తొగర్ల సురేశ్‌కు బుధవారం నిజామాబాద్‌లో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సరస్వతిరాజ్ హరిదా సాహిత్య పురష్కారాన్ని ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హరిదా రచయిత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.